విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

జనసేన కోసం సైనికుడిలా పనిచేస్తా

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని వైసీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన అనుచరులను పరిచయం చేశారు. ఆదివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం పంచకర్ల రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ భావజాలం, రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ పడుతున్న తపన చూసి తాను కూడా ఒక సైనికుడిలా ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నానన్నారు. అదే విషయం ఆయనతో చెప్పానని, ఈ నెల 20వ తేదీన అనుచరులతో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి పార్టీలో చేరతానని వెల్లడించారు. పార్టీ ఉన్నతి కోసం కృషి చేస్తానని, పవన్ కళ్యాణ్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నూటికి నూరుపాళ్లు న్యాయం చేస్తానని అన్నారు.

అక్షయపాత్ర ఫౌండేషన్ కార్యకలాపాలను పరిశీలించిన అంబటి రాయుడు

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలోని అక్షయ పాత్ర ఫౌండేషన్ కార్యకలాపాలను ప్రముఖ క్రీడాకారుడు అంబటి రాయుడు పరిశీలించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన ప్రశంసించారు. తాను ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదని, ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్‌ను అన్ని కలిసి వారి కార్యకలాపాలను సలహాలు, సూచనలను స్వీకరిస్తున్నారని అంబటి రాయుడు తెలిపారు.

వైఎస్సార్ షాదీ తోఫా అమలుపై హర్షం

విశాలాంధ్ర-దుగ్గిరాల : పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ఆర్థిక సాయన్ని రాష్ట్రంలోని నూర్ బాషా, దూదేకుల, పింజరి, లద్దాఫ్ ముస్లింలకు కూడా రూ.లక్ష వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించి, ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే అజెండాగా పెట్టుకుని ఆయా వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. గౌరవ పరంగా వివాహం జరిపించేందుకు షాదీ తోఫా పథకాన్ని అమలు చేసి నగదు సాయం రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచి అందించనున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఇస్లాం మతాన్ని ఆచరించే వీరిని బీసీ-బీగా పరిగణిస్తుండటంతో వారికి రూ.50 వేలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో కూడా వీరిని ముస్లింలుగానే పరిగణించి లబ్ధిని చేకూర్చేలా ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ముస్లిం, మైనార్టీల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులకు దాహార్తి తీర్చిన సాగర్ ఫౌండేషన్ ట్రస్ట్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఫిరంగిపురం కొండపై మూడు రోజులు పాటు జరిగిన కార్మెల్ మాత మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న వేలాది మంది భక్తులకు ఫిరంగిపురానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగు నీటి వసతులు కల్పించారు. సాగర్ ఫౌండేషన్ అధినేత ఆరె.విజయభాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు అందించడమే సాగర్ ఫౌండేషన్ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సమాజంలో పేద ప్రజలను, దిక్కు లేని అనాధులకు సహాయ సహకారాలు కల్పించడం తమ సంస్థ లక్ష్యమన్నారు. సాగర్ ఫౌండేషన్ సిబ్బంది షేక్.మహమ్మద్ రఫీ, షేక్.జుబేర్, షేక్. సుభహాన్ తదితరులు భక్తులకు తాగు నీరందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ మ్యాచ్

విశాలాంధ్ర-తాడేపల్లి : నిత్యం సేవ కార్యక్రమాలలో ఉంటే తాడేపల్లి, మంగళగిరి రోటరీ సభ్యులు ఆదివారం సాయంత్రం కుంచనపల్లి ఎస్.స్వేర్ టర్ఫస్ గ్రౌండ్‌లో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి రోటరీ క్లబ్ అఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో రోటరీ క్రికెట్ లీగ్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా రోటరీ సభ్యులు మాట్లాడుతూ ఇటువంటి క్రీడలతో రోటరీ సభ్యులకు నూతన ఉత్తేజంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్లు మురళీకృష్ణ, వేణుగోపాల్, జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, పీవీ సత్యనారాయణ, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు పరుచూరి కిరణ్, కార్యదర్శి చంద్ర ఓబులారెడ్డి, కోశాధికారి గోపు నాగ రాజేష్, మాజీ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, ఆర్.సుకుమార్ రెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ, రావూరి రమేష్ బాబు, శెట్టి రామకృష్ణ, దోనెపూడి క్రాంతికుమార్, మల్లికార్జున రావు, చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ శెట్టి రమేష్, ఎస్వీ నాగ కిరణ్, ఎం.నగేష్, కె.నరేంద్ర, రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు అందె రేవంత్, కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు, అందే మురళీమోహనరావు, మాయకుంట క్రాంతి కుమార్, పారేపల్లి నిరంజన్ గుప్తా, అనిల్ చక్రవర్తి, ప్రగడ రాజశేఖర్, తులిమిల్లి రామకృష్ణ, మాజీ అధ్యక్షులు త్రిపురమల్లి సతీష్, రామ్నాథ్ నాగేశ్వరరావు, గల్లా అమరేష్, ముదిగొండ కోటేశ్వరరావు, షేక్ జిలాని, డాక్టర్ దామర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటి, లాలుపురం రోడ్డు శశాంక గోయల్ కాలని, డోర్ నెం.25-24-117/1ఇరు కాపురస్తులు సంబరసు వీరబ్రహ్మం గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, రిజిష్టారు వారి ఆఫీసులో ద.నెం.10225/2014రుగా రిజిష్టరు కాబడిన టువంటి దస్తావేజును (తేది.07.01.2023)రును ఒక కవరులో పెట్టుకొని ది.07.01.2023న గుంటూరు అరండల్‌పేట 4వ లైను లోని ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు వద్ద రుణము కొరకు వచ్చియున్నారు. సదరు దస్తావేజు జిరాక్సు తీయించుకునే నిమిత్తం అరండల్ పేట 4వలైను, దగ్గర ఉన్న జిరాక్సు షాపులో జిరాక్సు తీయించుకొని తిరిగి వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజు భద్రపర్చుకున్న కవరు కనిపించలేదు. కావున దస్తావేజు ఎవరికైనా దొరికినా, సదరు ఆస్తి పై విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజుల లోగా తెలియపరచగలరు.

షేక్ మొయినుద్దీన్, అడ్వకేట్. గుంటూరు. సెల్: 9010313313

సీఎం పర్యటన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టండి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు : గుంటూరు, కృష్ణా జిల్లా లకు సంబంధించిన 47 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ, కృష్ణాయపాలెంలో జగనన్న లేఅవుట్లకు శంఖుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 24న పాల్గొననున్న దృష్ట్యా అందుకు తగ్గ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కోరారు. కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్సీలు తలసిల రఘురామ్, లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంత రావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర నాయుడు, జేసీ జి.రాజకుమారి, ఎన్‌టిఆర్ జిల్లా జేసీ సంపత్ కుమార్, విజయవాడ సబ్ కలెక్టర్ అధితి సింగ్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ అలీమ్ భాష, తాడికొండ నియోజక వర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, డీఆర్వో చంద్రశేఖర్ రావు, ఎంటీఎంసీ కమిషనర్ శారద దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ ధాని పరిధిలోని 25 లే అవుట్లలోని 47 వేల మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ, లే అవుట్లలోని ఇళ్లకు భూమి పూజ, ఇటుకల తయారీ యూనిట్, పైలాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 24న పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే వెంకటపాలెంలో ఏర్పాటు చేసే బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే లబ్ధి దారులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్, బారి కేడ్ల ఏర్పాట్లు, తాగునీరు, స్నాక్స్, టాయిలెట్లు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులకు జారీ చేసిన సూచనలను తప్పక పాటించి కార్యక్రమం విజయ వంతం అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ ప్రభాకర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీఆర్‌డీఏ పీడీ హరిహర నాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, డీఈఓ శైలజ, డీపీఓ కేశవ్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధు సూదన్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డీటీసీ షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

లంక భూముల రైతులకు పట్టాలివ్వాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : అనేక సంవత్సరాలుగా లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దుగ్గిరాల మండలం పెద్ద కొండూరులో దాసరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన లంక భూముల రైతుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంక భూములు సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వకపోవడంతో అనేకమందికి వారి భూములు ఆన్‌లైన్‌లో కనబడటం లేదని, దానివల్ల పాస్ బుక్‌లు పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన పంట రుణాలు పొందలేక వ్యవసాయంలో అధిక వడ్డీలకు ప్రైవేట్ రుణాలు తెచ్చుకొని చితికి పోతున్నారన్నారు. చాలామందికి వేసిన పంటలకు ఈక్రాప్ బుకింగ్ కూడా చేయడం లేదని, దీని వలన వ్యవసాయంలో ప్రభుత్వం కల్పించే రాయితీలకు, సబ్సిడీలకు దూరమయ్యారని దీనివల్ల అంతంత మాత్రంగా ఉన్న వ్యవసాయంలో నష్టాలు చవిచూస్తున్నారని వాపోయారు. లంక భూములు ప్రస్తుతం ఎవరు సాగు చేస్తున్నారో సర్వే చేసి వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షులు భీమిరెడ్డి అమ్మిరెడ్డి, ఎం.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం సేవలు హర్షనీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బోస్‌రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలోని సత్రం కమిటీ కార్యాలయం ఎదుట ఉచిత ప్రజా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు, సంఘ సభ్యుల పర్యవేక్షణలో తెనాలిలో అత్యధిక ఆధునిక వసతులు కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ శ్రీ చక్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ వైద్యులను, సేవాతత్పరతతో పని చేసిన ఆర్యవైశ్య ప్రముఖులను, పట్టణ ఆర్య వైశ్య ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, ఎంతో సేవాతత్పరతతో సమాజ హితం కోసం వ్యాపార లాభాపేక్ష లేకుండా పేద ప్రజలకు ఉపయోగపడాలనే గొప్ప ఆశయంతో హాస్పిటల్ యం.డి. కమ్మెల శ్రీనివాస్ ఆర్యవైశ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య సంఘం చేస్తున్న సమాజసేవలు హర్షణీయమన్నారు. విద్య వైద్యం, క్రీడా రంగాలలో అవసరతను బట్టి ఆర్యవైశ్య సంఘం సేవలందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘానికి తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని వెల్లడించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘాల కోఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, జవ్వాజి వెంకట కృష్ణారావు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆతుకూరి పూర్ణచంద్రరావు, మువ్వల శ్రీనివాసరావు గుప్త, కొల్లా గురునాధ గుప్త, తూనుగుంట్ల సుబ్బారావు, రమణ, ఉప్పల వరదరాజులు, గొడవర్తి సాయి హరేరామ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు న్యాయ సహాయంపై సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : మహిళలకు చట్టాల పట్ల అవగాహన అవసరమని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లా కళాశాల విభాగాధిపతి జి.విజయ సుధ అన్నారు. ఎస్‌డీసీ భవనంలోని మూట్ కోర్టు హాలులో జరిగిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి, చట్టాల పట్ల వారికి అవగాహన కల్పించేందుకు కేఎల్‌యూలోని న్యాయ కళాశాల అధ్యాపకులతో పాటు కేఎల్ మహిళా ఫోరం ముందుంటుందన్నారు. మహిళల్లో చట్టపరమైన అవగాహన, సాధికారతను పెంపొందించడం, చట్టపరమైన సహాయ సేవల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. స్త్రీల హక్కుల పరిరక్షణలో మరింతగా లింగ సమానత్వాన్ని సాధించడంలో న్యాయ సహాయం ప్రాముఖ్యత గురించి చర్చించామన్నారు. విశిష్ట వక్త మహిళా ఫోరం సభ్యురాలు డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ మహిళలకు న్యాయ సహాయం వివిధ అంశాలలో అంతర్ దృష్టులను పంచుకున్నారు. మహిళలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవలు, న్యాయ సహాయాన్ని పొందడంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళు లింగ-ఆధారిత హింసను పరిష్కరించడంలో న్యాయ సహాయం పాత్ర, మహిళల్లో చట్టపరమైన అవగాహన, సాధికారతను పెంపొందించే వ్యూహాలు వంటి పలు అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారథి వర్మ, ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అధ్యాపకులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అవోపా సహాయం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక అరండల్‌పేటలోని అవోపా కార్యాలయంలో అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన ఆదివారం పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు స్పిన్నింగ్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వి.సత్యనారాయణ పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 102 మందికి రూ.400లు చొప్పున పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ కె.రామలింగేశ్వరరావు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు, కార్యదర్శి రాధకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, వెంకట్రావు, ఊటుకూరి నాగేశ్వరరావు, కంచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ముగిసిన కార్మెల్ మాత మహోత్సవాలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఫిరంగిపురం కొండపై వెలసిన మహోన్నతమైన కార్మెల్ మాతను దర్శించుకోవడం అందరికి ఎంతో ఆశీర్వాదకరమని బాలయేసు కథెడ్రల్ దేవాలయ విచారణ గురువులు రెవ.డా.పామిశెట్టి బాలస్వామి అన్నారు. ఈ నెల 14నుంచి మూడు రోజులు పాటు జరిగిన కార్మెల్‌మాత మహోత్సవాలు ఆదివారం తో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆదివారం బాలయేసు కథెడ్రల్ దేవాలయంలో నిర్వహించిన దివ్యపూజా బలి కార్యక్రమంలో పాధర్ బాలస్వామి భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. అదేవిధంగా కార్మెల్ మాత కొండపై వేలాదిగా పాల్గొన్న భక్తులకు రెవ.ఫా.పోలిశెట్టి పాపయ్య, రెవ.ఫా.లింగారెడ్డి మర్రిరెడ్డి, రెవ.ఫా.చిన్నాబత్తిని జోసప్ కిరణ్‌లు నిర్వహించిన దివ్యబలి పూజా కార్యక్రమంలో పరిపూర్ణత కలిగిన కార్మెల్‌మాత మరియతల్లి మహిమను గురించి భక్తులకు వాక్యోపదేశించారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో రాష్ట్రంలో వివిధ సుదూర ప్రాంతాల నుంచి కార్మెల్‌మాత దర్శనం కోసం వచ్చిన భక్తులకు భోజనం విశ్రాంతి తీసుకొనేందుకు వసతులను దేవాలయ కమిటి వారు ఏర్పాట్లు చేశారు. కుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు కొవ్వొత్తులు వెలిగించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో రాత్రులంతా జాగారం చేసి వివిధ రకాల వస్తులు, తినుబండారాలు కొనుగోలు చేసుకొని ఆనందించారు. ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు డియస్పి పోతురాజు పర్యేక్షణలో సి.ఐ. వాసు ఆధ్వర్యంలో 130మంది పోలీసు భద్రతా ఏర్పాట్లు చేశామని ఫిరంగిపురం యస్.ఐ లక్ష్మీనారాయణరెడ్డి చెప్పారు. ఆర్మెల్ మాత ఉత్సవాలు విజయవంతంగా జరగడానికి కృషి చేసి వారందరికి పాదర్ . పామిశెట్టి బాలస్వామి అభినందనలు తెలిపారు.

బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక అమరావతి రోడ్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌ను ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ సీఈవో కరణ్ బజాజ్ మాట్లాడుతూ నూతన షోరూమ్ నందు విస్తృత శ్రేణి ఎల్ఈడి టీవీలు, కాంప్యూటర్లు, గాడ్జెట్లు మొదలగుని సులభ వాయిదా పద్ధతి ఎంపికలతో ఉత్తమ ధరలకు అభిస్తాయని తెలిపారు. వినియోగదారులకు అత్యుత్తమ ఎండ్-టు-ఎండ్ ఎలక్ట్రానిక్స్ షాపింగ్ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు , సిబ్బంది పాల్గొన్నారు.

నేడు స్పందన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు జీఎంసి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రాప్యారిస్ తెనాలిలో ఆదివారం స్థానిక ఏయస్ఎన్ స్టేడియంలో రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, తెనాలిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడాకారులు తమ ప్రతిభను చూపించడానికి ఒక ఫ్లాట్‌ఫారంగా వుంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రాప్యారిస్ తెనాలి స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్, తెనాలి డబుల్ హార్స్ అధినేత మునగాల శ్యామ్ ప్రసాద్‌ను ఆయన అభినందించారు. డబుల్‌హార్స్ అధినేత మునగాల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే కాకుండా, ఇటువంటి టోర్నమెంట్స్ ద్వారా ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి వస్తారని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి డియస్పి బి.జనార్ధనరావు, గుంటూరు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డబుల్ హార్స్ జనరల్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సునీల్, అచ్యుత సాంబశివరావు, నాగరాజు, రాము, పిఇటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు: డేగల

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో తమ పార్టీకి చెందిన సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటు హక్కును తొలగిస్తూ, జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు పది లక్షల ఓట్లు తొలగించినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్ రెడ్డి ప్రతిపక్షాల ఓట్లను ప్రత్యేకించి పార్టీకి చెందిన సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఓటర్లకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వలంటీర్ల ద్వారా ఇష్టానుసారంగా ఓట్లు తొలగిస్తున్నారని మండిపడ్డారు. నిజాయితీగా ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ము లేక జగన్ ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఉండే ఓట్లు మాత్రం ఎక్కడా కూడా తొలగించడం లేదన్నారు. కొంతమంది బూత్ స్థాయి అధికారులు వైసీపీ నాయకులతో కుమ్మక్కై వలంటీర్ల సహకారంతో పెద్దఎత్తున ఓట్లు తొలగిస్తున్నారన్నారు. దొంగ ఓట్ల నమోదు, ప్రతిపక్షాల ఓట్లు తీసివేతలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ ఢిల్లీకి పిలిచి చివాట్లు పెట్టారంటే సమస్య తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధమైన ఓటు హక్కును పౌరులకు లేకుండా చేస్తున్న దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్న ఇలా దొంగ మార్గంలో గెలవాలన్న ఆలోచనలు విడిచిపెట్టి పారదర్శకంగా ఎన్నికలకు సిద్ధపడాలని సూచించారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని శ్మశానాలను ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దుతామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. ఆదివారం నగరంలోని శ్రీనివాసరావుపేట కైలాస భూమి హిందూ స్మశానవాటికలో రూ.1.30 కోట్లతో గ్యాస్ క్రిమిటోరియం నిర్మించుటకు గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో స్మశాన వాటికల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శ్రీనివాసరావుపేట శ్మశాన వాటికను 8 డివిజన్ల లోని సుమారు లక్ష మంది ప్రజలు వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో రూ.5.75 కోట్లతో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రూ.1.30 కోట్లతో గ్యాస్ క్రిమిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కర్మకాండలు నిర్వహించుటకు బస్టాండ్ వద్ద గల సత్రాన్ని వినియోగిస్తున్నారని, ఇకనుంచి కర్మకాండలు శ్రీనివాసరావు పేట శ్మశాన వాటికలోనే నిర్వహించుటకు వీలుగా సత్రాన్ని కూడా నిర్మిస్తున్నామని తెలియచేశారు. అంతేకాక గ్రీనరీ, సంప్రదాయం ప్రకారం నిర్వహించు ఇతర కార్యక్రమాలు, కొన్ని రోజుల పాటు అక్కడే ఉండు నిమిత్తం గదులు, భోజనశాల, వంటశాల, కేశకండనం, సాన్నపు గదులు, అస్థికలు భద్రపరుచు గదులు, స్మశాన వాటిక బయట రోడ్డు విస్తరణ, లైటింగ్, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్మశాన వాటికలో వారి వారి సంప్రదాయాల ప్రకారం పుడుపూ, దహనం(కట్టెల), ఎలక్ట్రికల్ దహన యంత్రం (క్రిమిటోరియం) ఏర్పాటు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్మశాన వాటికలో పార్థీవ దేహాలను కొన్ని రోజుల పాటు భద్రపరచుటకు ప్రత్యేకంగా ఐస్ మార్చురీ గదులు ఇతర బాక్సులు, పలు దేవతామూర్తుల విగ్రహాలు కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, గేదెల నాగ రంగమణి రమేష్, తేలుకుంట్ల హనుమాయమ్మ యోగేశ్వరరావు, కాంద్రుకుంట గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-గుంటూరు : బదిలీల్లో రీ..అపోర్షన్మెంట్ కింద స్థాన చలనం చెందిన ఉపాధ్యాయులకు పెండింగ్ జూన్ నెల జీతాలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహ మ్మద్ ఖాలీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో బసవలింగారావు మాట్లాడుతూ బదిలీలలో రీ..అపోర్షన్మెంట్ ద్వారా 500 మందికి పైగా ఉపాధ్యాయులు స్థాన చలనం చెంది నూతన పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులకు, ప్లస్2 పనిచేస్తున్న పీజీటీలకు, అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల గ్రేడ్2 ప్రధానోపాధ్యాయులకు, ఎంఈఓ-2లకు జూన్ నెల జీతాలు రాక, జులై నెల జీతాలు కూడా వస్తాయో రావో అని ఆందో ళన చెందుతున్నారన్నారు. కొత్తగా ఉత్పన్నమైన పోస్టులలోకి వచ్చిన ఉపా ధ్యాయుల కేడర్ స్ట్రెంత్ పొసిషన్ ఐడీలు మ్యాపింగ్ చేస్తేనే జీతాలు వస్తాయని, దీనిని పూర్తి చేయాలని విద్యాశాఖ, ట్రెజరీ అధికారులకు పలుమార్లు లేఖలు ఇచ్చి ప్రాతినిధ్యం చేసినప్పటికీ కాలయాపన తప్ప ఇప్పటికి వరకు ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఖజానా అధికారులు జూన్ నెల 20 రోజులకు జీతాలు రాని ఉపాధ్యాయులందరకీ జీతాలు వచ్చేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. పి.నాగశివన్నారాయణ, పుట్టా జనార్ధనరావు, పి.మాణిక్యాలరావు, టి.రామలీల, జిల్లా కార్యదర్శులు పసుపులేటి శ్రీను, సిద్ధిక్, ప్రసాదరావు, కేసన రమేష్, వై.నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘీయుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ గౌడ సంఘీయుల ఆత్మీయ సమావేశం మంగ ళగిరి పట్టణ అధ్యక్షులు వాకా మాధవరావు అధ్యక్ష తన మంగళగిరి ఎమ్మెస్సెస్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం ఉప్పలవారిపాలెంలో గౌడ సామాజికవర్గానికి చెందిన అమర్నాథ్ గౌడ్‌ను అధికార పార్టీ రౌడీ మూకలు అత్యంత పాశవికంగా పెట్రోల్ పోసి కాల్చి చంపారని, బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం తప్పించుకుంటోందన్నారు. ఘటన జరిగి నెల రోజులైనా ఇంత వరకు నిందితులకు శిక్ష పడలేదని అమర్నాథ్ కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితులను స్వయంగా వైసీపీ నాయకులే కాపాడుతున్నందున శిక్షపడటం లేదని అన్నారు. గంజాయి మత్తులో నలుగురు యువకులు తన సోదరిని వేధిస్తుంటే, ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగలబెట్టేంత ఉన్మాదానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డే కారణం అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గౌడ కులస్థులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. తక్షణమే నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో శిక్షించకుంటే బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఆత్మీయ సమావేశంలో వాకా మంగరావు, తాత కోటయ్య, ఎమినేని కోటేశ్వరరావు, కంచర్ల శివప్రసాద్, కంచర్ల రంగారావు, గోర బాలాజీ, జూపల్లి వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, కంచర్ల వెంకటేశ్వరరావు, దుర్గారావు, ఎమినేని దుర్గ సతీష్, కె వెంకటరత్నం, పలగాని శ్రీనివాసరావు, సాంబశివరావు, పడమటి పుల్లారావు, టి.మహేంద్రబాబు, గోర రంగారావు, ఈ.శంకరరావు, కుక్కల శ్రీహరి, కుక్కల సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో బీపీటీ బియ్యం

విశాలాంధ్ర-పొన్నూరు : నాణ్యమైన బీపీటీ రకాల బియ్యాన్ని అందరికీ అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. స్థానిక రైతు బజార్‌లో సామాజిక బాధ్యతగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తక్కువ ధరల బీపీటీ బియ్యం స్టాల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో బీపీటీ బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆధార్ కార్డు చూపి 20 కేజీల చొప్పున తక్కువ ధరకు బీపీటీ బియ్యాన్ని పొందే వెసలుబాటును కల్పించిందని ఆయన పేర్కొన్నారు. రూ.56లు ఉన్న బీపీటీ రకం బియ్యాన్ని రూ.46లకు, రూ.54లు ఉన్న బీపీటీ రకాన్ని రూ.44లకు రైతు బజార్‌లో అందించడం జరుగుతుందని, దీన్ని పొన్నూరు పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మామ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీవీ చౌదరి, రైతు బజార్ ఈవో నాగమణి, పొన్నూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ఆకుల సాంబశివరావు, కె.సత్యనారాయణ, జె.హరిబాబు, మద్ది చంద్రమోహన్, కోటా సుబ్బారావు, క్లర్క్ మోహన్ శ్రీధర్, గోపిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామానికి చెందిన గోగుల పాటి వెంకటేశ్వర్లు కుమార్తె పైనీ బీటెక్ విద్యాభ్యాసానికి లాప్‌టాప్ ఆవశ్యకతను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచన, సహకారంతో ప్రవాస భారతీయులు హుస్సేన్ నగరం గ్రామస్తుడు మాగులూరి భాను ప్రకాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, నరసరావుపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి గుడిపూడి చిన్నరాజు, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మేదరమెట్ల సౌమిత్, త్రిశక్తి పీఠం ఆలయ శాశ్వత ధర్మకర్త పొట్టి నాగమల్లేశ్వరరావులు విద్యార్థికి లాప్‌టాప్ అందించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అర్తిమల రమేష్ తెలిపారు. ఆదివారం లాప్‌టాప్‌ను మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, అర్తిమళ్ళ రమేష్ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ పద్దముడి అప్పారావు, ఉపసర్పంచ్ జాగర్లమూడి రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష, పమిడాల వెంకటరావు, గుడిపూడి బాబు తదితరులు ఉన్నారు.

మండల బీసీ సెల్ కన్వీనర్‌గా మస్తాన్‌రావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల వైసీపీ బీసీ సెల్ కన్వీనర్‌గా మండల పరిధిలోని కంభంపాడు గ్రామానికి చెందిన యామర్తి మస్తాన్‌రావు నియమించినట్లు మండల వైసీపీ కన్వీనర్ ఎస్‌కే మస్తాన్ షరీఫ్ తెలిపారు. అనంతరం మస్తాన్‌రావు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు తనను కన్వీనర్‌గా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు. అనంతరం మస్తాన్ మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాల్లో ఉన్న బీసీలను కలుపుకొని వైసీపీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఆదివారం అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో మాస శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు చరణ్ శర్మా ఆదిత్యా శర్మా పాల్గొని 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభించి భక్తులతో శివలింగానికి అయోధ్య స్వామి విగ్రహానికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం స్వామివారికి అష్టోత్తర నామం బిల్వ పూజ పంచామృత అభిషేకాలు వివిధ రకాల పూజలు నిర్వహించి గురు చరిత్ర పారాయణం, లలితా సహస్రనామం అనంతరం భజన వలి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి రామకృష్ణ, కోటేశ్వరమ్మ, స్వతంత్ర భారతి సుబ్బారావు, వెంకయ్య స్వామి, సాంబరాజ్యం, సీతమ్మ, సాయి, తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు

విశాలాంధ్ర-మాచర్ల : మానవుని మేధోశక్తిని పెంచడంలో క్రీడలు దోహదపడతాయని మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ అన్నారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కోదండ రామాలయంలో క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షతన జరిగిన చెస్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తురకా కిషోర్ మాట్లాడుతూ చెస్ ఆడటం వల్ల విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన క్లబ్ ప్రెసిడెంట్ చెన్నకేశవరావును అభినందించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పందిరి నరసింహారావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉప్పలపాడు జానీ, మేడం నాగేశ్వరరావు, తిరువీధుల వెంకట నాగేశ్వరరావు. బ్రహ్మారావు, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, బాచ్చు రాజు, కుమార్, మేడ వెంకట లక్ష్మి, బాలబోయిన పాపారావు, చెస్ మాస్టర్ కిరణ్ పాల్గొన్నారు.

ప్రజలు ఎన్నుకుంటేనే ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : స్థానిక ఎన్నికల్లో ఓటర్ల ప్రమేయం లేకుండానే ఏకగ్రీవాలంటూ అధికారం చేపట్టి ప్రజాప్రతినిధు లుగా చలామణి అవుతున్నారని తెలుగుదేశం పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. ఆదివారం విజయపురిసౌత్‌లో వీరాస్వామి విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజల మద్దతు లేకుండానే అక్రమంగా ఎన్నికై నేడు నీతి వాక్యాలు వల్లిస్తున్నారన్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి గురించి స్థాయి మరచి మాట్లాడుతున్నారని విమర్శిం చారు. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించటంలో అర్థం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్లలో భారీ మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. కార్యక్రమంలో బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, చెల్లూరి అప్పలరాజు, కట్టా రాజు, రమావత్ స్వామి నాయక్, పవన్, రామ్ చంద్, గోసల జగదీష్ పాల్గొన్నారు.

పిల్లల పుస్తక పఠనంలో తల్లిదండ్రులదే బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థి దశ నుండి పిల్లల్లో చైతన్యం, సమాజం పట్ల అవగాహన కల్గించడంలో పుస్తక పఠనం గ్రంథాలయాలకు వెళ్ళడంలో ఉపాధ్యాయుల కంటే ప్రధానంగా తల్లిదండ్రుల బాధ్యత ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ విశ్రాంత సంచాలకులు వాడ్రేవు చిన వీరభద్రుడు ఉద్ఘాటించారు. ఏపి గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ ఆదివారం స్థానిక బెంజీసర్కిల్ సమీపంలో ఉన్న సర్వోత్తమ గ్రంథాలయంలో జరిగంది. అరసవిల్లి కృష్ణ (విరసం) చలపాక ప్రకాష్ (రచయిత), దివికుమార్ (జనసాహితి) తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల హామీలు ఏమయ్యాయి..?

విశాలాంధ్ర-వినుకొండ: నాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేగా మక్కెన మల్లికార్జున రావు వినుకొండను పంచాయతీ స్థాయి నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి పట్టణంలో 100 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశారు. ఇక వైఎస్ తనయుడు జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వినుకొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులకు శాశ్వత పథకాలకు పలు సమస్యలను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యలన్నింటినీ తక్షణం పరిష్కరిస్తామని నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే నాలుగేళ్లు గడుస్తున్నా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అడిగిన అభివృద్ధి పనులు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. వినుకొండ శాశ్వత తాగునీటి పథకానికి 200 ఎకరాలు సింగర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే 1000 ఎకరాలుగా ఉన్న దొండపాడు చెరువులోని కొంత భాగాన్ని విడగొట్టి వినుకొండ మంచినీటి పథకానికి వినియోగిస్తామన్నారు. ఏమి పూర్తి కాలేదు. సింగర చెరువులు రెండు నింపుకునేందుకు సాగర్ రైట్ కాల్వ నుండి రెండు చెరువులకు పైపులను పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు పైపులైన్లు ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు 24 గంటలు తాగు నీరు సరఫరా చేస్తామని ఎన్నికల హామీలు గుప్పించారు. అలాగే నూజెండ్ల మండలంలోని తంగిరాల గ్రామం వద్ద గుండ్లకమ్మ పై డ్యాం నిర్మాణం చేపట్టి నూజెండ్ల వినుకొండ మండలాలకు సాగు. తాగునీరు సరఫరా చేస్తామని వాగ్దానాలు చేశారు. ఇక వినుకొండ నియోజకవర్గంలోని అన్ని వాగులపై చెక్ డాములు నిర్మించి గ్రౌండ్ వాటర్ పెంచే విధంగా కృషి చేస్తామని ఎన్నికల వాగ్దానాలు చేశారు. ఇక వరికపూడి సెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి బొల్లాపల్లి, వినుకొండ మండలాలకు సాగు. తాగునీరు అందిస్తామని అన్నారు. వినుకొండలో అగ్రికల్చరల్. వెటర్నరీ. ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుతోపాటు. మండల కేంద్రాల్లో కేంద్రీయ విద్యాలయా లను. ఏర్పాటుచేసి విద్యా పరంగా నియోజకవర్గాన్ని అగ్ర భాగాన నిలుపుతామని హామీలు ఇచ్చారు. అలాగే వినుకొండలో ఇండస్ట్రియల్ పార్కును. ఆటోనగర్ ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపడతామన్నారు. ప్రభుత్వ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఆ ప్రాంతంలోనే ఉపాధి పొందుతున్న వారికే షాపులు కేటాయిస్తామన్నారు. ఇక పట్టణంలో మంచి ఆహ్లాదకర మైన పార్కును ఏర్పాటు చేసి ఇండోర్. అవుట్ డోర్ స్టేడియం నిర్మాణాలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని.. ఇలా ఎన్నికల సమయంలో వాగ్దానాలు గుప్పించారు. ఈ నాలుగేళ్లలో ఎన్ని పనులు పూర్తి చేశారో ఎమ్మెల్యే బొల్లా ఆత్మ పరిశీలన చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

పేటలో వైసీపీ, టీడీపీ శ్రేణుల రాళ్ల యుద్ధం

కోటప్పకొండ రోడ్డులో మూడు గంటల పాటు ఉద్రిక్త వాతావరణం

టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ అరవింద్ బాబు కారు, రూరల్ సీఐ జీపు ధ్వంసం

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ అరవింద బాబు మధ్య గత కొన్ని రోజులుగా మాటల యుద్ధం కొనసాగుతుంది. ఆదివారం చిలికి చిలికి గాలివానగా మారి టీడీపీ, వైసీపీ శ్రేణులు ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వు కొని దాడులకు పాల్పడ్డారు. కోటప్పకొండ రోడ్డులో సుమారు 400 మంది టీడీపీ, వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున బాహాబాహికి దిగారు. కాగా దాడికి కారణం టీడీపీ నాయకుడు చల్లా సుబ్బారావుకు వైసీపీ అభిమాని జడ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వాలని, ఆ డబ్బు విషయంలో టీడీపీ నాయకులు జడ శ్రీనివాసరావు ఇంటిపైకి వెళ్లి దౌర్జన్యం చేశారని, దీంతో వైసీపీ నాయకులు చల్లా సుబ్బారావు ఇంటిపై దాడికి ప్రయత్నించినట్లు వైసీపీ శ్రేణులు అంటున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు వైసీపీ, టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున రాళు ల్లరువ్వుకుంటూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ దాడి విషయమై మాట్లాడుతూ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ అరవింద్ బాబు, నాయకులు చల్ల సుబ్బారావుతోపాటు మరో 40 మంది జడ శ్రీనివాసరావు ఇంటిపై, కుటుంబ సభ్యులపై దాడి చేశారని అన్నారు. నరసరావుపేటలో డాక్టర్ అరవింద్ బాబు అనుచరులు వచ్చినట్లు ఆరోపణలు చేస్తూ, తమ పార్టీ శ్రేణులపై దాడులు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ దాడిలో డాక్టర్ అరవింద బాబు కారుతోపాటు, రూరల్ సీఐ జీపు ధ్వంసమైంది. అరవింద్ బాబు కార్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి అక్కడి నుంచి పంపించేశారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై గత కొంతకాలంగా టీడీపీ ఇంచార్జ్ అరవింద్ బాబు పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. టీడీపీ, వైసీపీ మధ్య తలెత్తిన ఘర్షణకు, దాడులకు ఈ వివాదమే కారణమని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

వైభవంగా రేణుక అంకమ్మ తల్లి వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బుచ్చి పాలెం గ్రామంలో ఆది వారం అనాది నుంచి వస్తున్న రేణుక అంకమ్మ వార్షి కోత్సవ పూజ వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద మంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమున డప్పు వాద్యాలతో ఉదయం 6 గంటలకు మహిళా భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమం కుంకుమ పూజ నిర్వహించి భక్తులచే లలితా సహస్రనామం భజన వలి సంస్కృతి కార్యక్రమాలు భాగంగా మొక్కపాటి బ్రహ్మం కోలాటం భజన భక్తులను ఆకట్టుకుంది. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని రేణుక అంకమ్మ కృపకు పాత్రులు అయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పరుచూరి నాగబాబు, గ్రామ పెద్దలు పాల్గొని విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు 5000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని వినతి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ మీదుగా వెళ్ళే పలు ఎక్స్ ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరుతూ ఆదివారం స్థానిక బిజెపి నాయకులు మేడం రమేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ ఆదివారం వివరాలను వెల్లడించారు. ఢిల్లీలోని రైలు భవన్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణ ను కలిసి వినుకొండ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ రైల్వేస్టేషన్‌గా ప్రకటించి నందుకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించినట్లు చెప్పారు. వినుకొండ రైల్వే స్టేషన్‌కు ప్రతిరోజు 30 గ్రామాల నుండి సుమారు 1500 మంది ప్రయాణం చేస్తున్నారని, వినుకొండ రైల్వే స్టేషన్ మీదుగా వెళ్ళే రైలు నెంబర్ 17211, 17212 కొండవీడు ఎక్స్ప్రెస్‌ను నిలపాలని, 22883, 22884 గరీబ్ యశ్వంతపూర్ ఎక్స్ప్రెస్‌కు వినుకొండలో హాల్టు ఇవ్వాలని మంత్రిని కోరారు. అలాగే నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ వినుకొండ వరకు పూర్తి చేసి సికింద్రాబాద్ నుండి నడికుడి శావల్యాపురం, వినుకొండ మీదుగా మార్కాపురం వరకు కొత్త ట్రైన్ నడపాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మేడం రమేష్ పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి స్పందించి త్వరలోనే సికింద్రాబాద్ నుండి నడికుడి శావల్యాపురం వినుకొండ మీదుగా ట్రైన్ నడుపుతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అదేవిధంగా రెండు ఎక్స్ ప్రెస్ ట్రైన్ లు వినుకొండ స్టాఫ్ ఏర్పాటు గురించి పరిశీలిస్తామని చెప్పారని రమేష్ తెలిపారు.

తిరుపతమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం కు ఆదివారం తెల్లవారు జామునుండి అమ్మ వారి భక్తులు వివిధ వాహనాలల్లో ఆలయానికి చేరుకొని మున్నేటిలో తల స్తా న్నాలు ఆసరించి పాల పొంగళ్ళు పొంగించు కొన్ని పిల్లా పాపలతో అమ్మ వారిని దర్శిం చుకొని వారి మొక్కులు తీర్చు కూన్నారు.భక్తులతో ఆలయం కిటకిట లాడింది.వచ్చిన భక్తులకు ఎలాం టి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేశారు.

విజయవాడ మహాధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఆల్ ట్రేడ్ యూనియన్‌లో ఆధ్వర్యంలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి పిలుపునిచ్చారు. సిఐటియు ముఖ్య కార్యకర్తల వర్క్ షాప్ ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి 9 సంవత్సరాల పాలన కాలంలో కార్మికవర్గంపై తీవ్రమైన దాడి చేస్తుందన్నారు. లేబర్ కోడ్ తీసుకురావటం ద్వారా కార్మికులు కనీసం యూనియన్ పెట్టుకునే హక్కులు సహితం కోల్పోతారన్నారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటీకరణ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ, అదానీ సేవలో ఉంటూ కార్మిక హక్కులు కాలరాస్తూ తీవ్రదాడి చేస్తుందన్నారు.కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కేంద్ర కార్మిక సంఘాలన్నీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ విధానాలు విరమించుకోవాలని లేకపోతే జరుగు పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు ఈ నెల 25వ తారీఖున పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరుగుతుందని దీనిలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా నాయకులు యం.సాంబశివరావు, బి ముత్యాలరావు, నన్నపనేని శివాజీ, వి.దుర్గారావు, షేక్.హుస్సేన్ వలి, యస్.రమాసుష్మా, యం.భాగ్యరాజ్, యస్.రమేష్, టి.రాధ, వెంగమ్మ, బి.సత్యనారాయణ, యస్.యం.వలి, బాషా, నాగరాజు, యం.రవి తదితరులు పాల్గొన్నారు.

'కాపుల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది'

విశాలాంధ్ర-అచ్చంపేట : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అచ్చంపేట మండల కాపు నాయకులకు దిశ దశ నిర్దేశించి తెలుగుదేశం పార్టీ కాపులకు అండగా ఉంటుందని వారి సంక్షేమ అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకి ఎప్పుడు అండగా ఉంటుందని డాక్టర్ కొమ్మాలపాటి అన్నారు. గ్రామాల్లో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మణిపూర్‌లో దాడులు అరికట్టాలని శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై క్రైస్తవ సంస్థలపై జరుగుతున్న దాడులను అరిక ట్టాలని కోరుతూ ఆదివారం పట్టణ క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్‌కార్మెల్ మాత చర్చ్ వద్ద నుండి నెహ్రూ చౌక వరకు క్రైస్తవ విశ్వాసులు శాంతి ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్లో శాంతి నెలకొనాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దమనకాండను అరికట్టాలని, ప్రజా స్వామ్య భారతదేశంలో క్రైస్తవులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

గౌతమ్ లిటల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గౌతమ్ లిటల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ ఆవిష్కరణ జరిగింది. ఆదివారం బి ఆర్ టి ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన క్లబ్ గౌతమ్ లిటిల్ చాంప్స్ క్లబ్ ఆవిష్కరణ చేశారు. అంతర్జాతీయ క్లబ్‌లో తొలి చిల్డ్రన్ క్లబ్ గా ఖ్యాతి పొందిందని జిల్లా వా కర్స్ గవర్నర్ డీవీఎస్ రామలింగరాజు అన్నారు.

యూసీసీకి వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో ఆదివారం స్థానిక షాదీఖానాలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో యూనియన్ సివిల్ కోర్టుకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు అధ్యక్షత వహించారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ప్రముఖ ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులు మాట్లాడుతూ యూసీసీ ప్రవేశపెట్టడం ద్వారా దేశంలోని వివిధ వర్గాల ప్రజల జీవన స్థితిగతులపై ప్రభుత్వ పెత్తనం పెరుగుతుందని వారు ఖండించారు. 2018లో 21వ లా కమీషన్ నివేదిక ప్రకారం మోదీ ప్రభుత్వం ఉమ్మడి పౌరసత్వం తదితర అంశాలపై చర్చించాల్సింది పోయి కమీషన్ నివేదికను బుట్ట దాఖలు చేసిందన్నారు. ఉమ్మడి పౌరసత్వాన్ని పక్కనపెట్టి ఆయా మతాల్లో ఉన్న వివక్షను ముందు తొలగించాలని డిమాండ్ చేశారు. 2024లో అధికారం కోసం మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న ఉమ్మడి పౌరసత్వాన్ని ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజారావు, మాలమహానాడు అధ్యక్షులు మల్లెల వెంకటరావు, ప్రజానాట్యమండలి సభ్యులు ఆరేటి రామారావు, ఏయూఎంఎల్ మొరాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కా శ్రీనివాస్, బాజీ సాహెబ్ ప్రముఖ న్యాయవాది, యాతాటి కిషోర్, బీఎస్పీ నాయకులు గేర సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.శ్రీనివాస్, కేఎన్‌పీఎస్ నాయకులు, అల్తాఫ్ ఆంధ్ర ముస్లిం లీగ్, దేవరకొండ కోటేశ్వరరావు ఎరుకుల హక్కుల పోరాట సమితి, మద్బుల్ బేగ్ ప్రముఖ న్యాయవాది, ఎస్‌కే బద్రుద్దీన్ రిటైర్డ్ టీచర్, సాంగ్ గా జాకబ్ రిటైర్డ్ టీచర్, వెంకటేశ్వర్లు గుడిసె వాసుల సంఘం నాయకులు, పఠాన్ ఫైరోజ్ టీడీపీ నాయకులు, దేవరకొండ శ్రీనివాస్, గేయ రచయిత ప్రజాస్వామ్యవాదులు పాల్గొని ప్రసంగించారు.

శంకర కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-అచ్చంపేట : గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఉచితంగా నేత్రవైద్యం అందించడం చాలా గొప్ప విషయమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం శంకర ఆసుపత్రి వారు చేస్తున్న సేవలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి చికిత్సలు చేయించుకోలేని వారు శంకర ఆసుపత్రి వారి వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. 25 సంవత్సరములుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతోమందికి కంటి ఆపరేషన్లు ఏర్పాటు చేస్తున్న వైసీపీ రాష్ట్ర నాయకులు నూతలపాటి హనుమయ్యని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి వైద్యాన్ని కూడా ఇంటి ముందుకు తెచ్చిందన్నారు. గ్రామాల్లో హెల్త్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. మనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైనవని మన తదనంతరం నేత్రదానం చేయడం వల్ల మరొకరికి జీవితాన్ని ఇచ్చిన వాళ్లమవుతామని అన్నారు. శంకర కంటి ఆసుపత్రి వారు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని నాణ్యమైన వైద్యం అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండలం వైసీపీ కన్వీనర్ చిలక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యూసీసీని నిరసిస్తూ రౌండ్ టేబుల్

విశాలాంధ్ర - నకరికల్లు : బీజేపీ అమలు చేస్తున్న యూసీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసిస్తూ నకరికల్లులోని భగత్‌సింగ్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. పీడీఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించగా భారత్ బచావో రాష్ట్ర కమిటీ నాయకులు కోలా నవ జ్యోతి, పీడీఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూసీసీ ఉమ్మడి పౌర స్మృతిని అందరూ నిరసించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి మళ్లీ అధికారం పొందాలని బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, గిరిజనులు, ఆదివాసీలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనుధర్మం అమలు చేయాలని పన్నాగం పన్నుతుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, సమానత్వ సమాజం కోసం బీజేపీని ఓడించాలని, యూసీసీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.కోటానాయక్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ సైదా, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ హుస్సేన్, సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక మండలాధ్యక్షుడు మజావర్ జాన్ అహ్మద్, వైకాపా నాయకులు సలీల్, టిడిపి నాయకులు నాడాల జాను, సిఐటియు నాయకులు గోదా చిన్న, మాల మహానాడు సోషల్ మీడియా ఇన్‌చార్జి గోదా బాల, జిలానీ, మాణిక్యరావు, కరెంటు సైదా, సి.హెచ్.చింతయ్య, మడకా వెంకటేశ్వర్లు, అమరా మస్తాన్, లాలూ, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

విశాలాంధ్ర-దుర్గి : మాచర్లకు చెందిన శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బొమ్మిరెడ్డి స్వాతి దుర్గి గ్రామంలో సొంత ఖర్చుతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని దుర్గి మార్కెట్ కమిటీ చైర్మన్ వెలిదండి గోపాల్ అన్నారు. దుర్గిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మాచర్ల శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బి.స్వాతి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో శిబిరానికి వచ్చిన 300 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుముందు రోగాల బారిన పడకుండా ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ సేవ చేయాలనే దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ మేనేజర్, పీఎంపీ, ఆర్ఎంపీ పల్నాడు మెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎ.శ్రీనివాసరావు, దుర్గి పీఎంపీ షేక్ నాగూరు భాష తదితరులు పాల్గొన్నారు.

117 జీవో రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రాథమిక పాఠశాలలను బలి చేస్తున్న 117 జీవోని రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సరం 3,4,5 తరగతులు మెర్జింగ్‌కు గురియైన ప్రాథమిక పాఠశాలలు తల్లిదండ్రుల ఆదరణకు దూరమై త్వరలో మూత పడేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాథమిక పాఠశాలలో పిల్లల్ని చేర్చడానికి తల్లిదండ్రులు ఇష్టపడక ప్రైవేటు పాఠశాలలో చేరుచున్నారని అన్నారు. కావున తక్షణమే జీవో నెం.117ని రద్దు చేసి ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదు తరగతులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విద్య సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తగ్గటానికి ప్రభుత్వ విధానాలే కారణం అని ఆరోపించారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరమై ప్రైవేట్ కాన్వెంట్‌లో చేరితే నాడు-నేడు పేరుతో రూ.వేల కోట్లు ఖర్చు చేసి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతన బాధ్యతల భారం ప్రభావం బోధనపై పడి పిల్లలకు నష్టం జరుగుతుందని, బోధనకు మాత్రమే పరిమితం చేయాలని అన్నారు. రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి, ఎస్.కుమార్ రాజా, ఎం.హనుమంతరావు, జి.వెంకటేశ్వర్లు, శివపార్వతి, ఎండీ దౌలా, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని నాగుల బండ బజారుకు చెందిన సాధు సుబ్బారావు కుమార్తె బొమ్మిశెట్టి కళ్యాణి రక్తహీనతతో బాధపడుతుండటంతో ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసరమైనందున స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారు రోటరీ బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో పోస్టల్ ఏజెంట్ చిన్ని కామేశ్వరరావు వద్ద ఆదివారం రక్తాన్ని సేకరించి కళ్యాణికి రక్తదానం చేశారు. అద్దంకిలో ఇప్పటి వరకు 418మందికి రక్తదానం చేసినట్లు సుధాకరరావు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య, కోశాధికారి కాల్లా భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర-అద్దంకి ; అందరివాడుగా పేరున్న చీరాల తహశీల్దార్ ప్రభాకర రావు గతంలో అద్దంకిలో విధులు నిర్వహించి బదిలీపై చీరాల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం అయినందున అద్దంకికి చెందిన ఏ.పి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటి సభ్యులు ఆదివారం చీరాలలో తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిన రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ మాట్లాడుతూ ప్రభాకరరావు ఎక్కడ పనిచేసినా అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ మంచి పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు జగన్నాథం యోహాన్, కొమ్మాలపాటి బుజ్జి, బందారు చంటిబాబు, శ్రీమన్నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక శాఖా గ్రంథాలయానికి ఆదివారం పట్టణానికి చెందిన మంతెన రామగోపాలకృష్ణ మూర్తి వివిధ రకాలైన పుస్తకాలు సూర్యదేవర రామమోహనరావు, యద్దనపూడి సులోచనారాణి, మల్లాది వెంకటకృష్ణమూర్తి తదితరులు వ్రాసిన నవలలను వితరణ చేశారు. పాఠకులు పుస్తకాలను వినియోగించుకోవాలని గ్రంథపాలకుడు చుండూరి సుగుణరావు కోరారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్ వాడీ కార్యకర్తలకు, తొమ్మిది మంది ఆయాల ఖాళీలకు దరఖస్తులు స్వీకరిస్తున్నామని సిడిపిఓ సుభద్ర ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఖాళీలకు శ్యామలవారిపాలెం ఒకటి(ఓసీ), సూరావారిపల్లి ఒకటి(ఓసీ) ఖాళీలకు, మరో తొమ్మిది ఆయాల ఖాళీలు నూతలపాడు, జొన్నతాలి, దర్శి, రాజుపాలెం, వలపర్ల, చిలుకూరివారిపాలెం, గన్నవరం, క్వరీగుంట్ల గ్రామాలలోని ఆయాల నియామకానికి దరఖస్తులు పర్చూరులోని తమ కార్యాలయంలో ఈనెల 22 వరకు అందించ వచ్చునని ఆమె కోరారు.

ఘనంగా లక్ష తులసీదళ అర్చన

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో సీతారామస్వామి దేవస్థానము నందు సీతారామ స్వామి వారికి ఆషాడ మాసోత్సవంలో ఆషాడ బహుళ చతుర్దశి పురస్కరించుకుని సామూహిక లక్షతులసీదళ అర్చన భక్తి శ్రద్ధలతో ధర్మకర్తలు నిమ్మరాజు శేష కుమార్ నిర్వహించారు. అర్చకులు దీవి మురళీకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలను తిలకించారు. అనంతరం తీర్థం ప్రసాదాలను పంపిణీ చేశారు.

సుభాషిణికి ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షురాలు ఐ.సుభాషిణికి ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డ్ లభించింది. 2022-23 సంవత్సరానికి గాను ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ అవార్డ్ అందజేశారు. హైదరాబాద్ బేగంపేటలో ఉన్న ప్లాజా హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ ఛైర్మన్ లీలచంద్వాని చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా డా. ఐ బాబూరావు, రోటరీ క్లబ్ సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఘర్షణ కేసులో పరస్పర కేసులు నమోదు

విశాలాంధ్ర - యద్దనపూడి : ఇరు కుటుంబాల మధ్య జరిగిన గొడవతో ఇరువురు ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకున్నట్లు యద్దనపూడి ఎస్సై అనూక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సురవరపుపల్లి గ్రామంలో రాత్రి 10:45 గంటలకు గుంటుపల్లి ఏడుకొండలు అను వ్యక్తి మద్యం సేవించి, ఆయన బాబాయి అయిన గుంటుపల్లి ఆదినారాయణ,వాళ్ళ భార్య అంకమ్మలను కనకం వీరాంజనేయులు కుటుంబమును తిట్టుచుండగా, ఇంటికి ఎదురుగా ఉన్న కనకం వీరాంజనేయులు తమ కుటుంబమును ఎందుకు తిట్టుచున్నావని, అడుగుచుండగా మాట మాట పెరిగి గొడవ పెద్దదైందని అన్నారు. ఇరు కుటుంబములకు గతంలో గొడవలు మనస్పర్ధలు ఉన్నందున, ఇరు కుటుంబీకులు గొడవపడి కొట్టుకున్నారని, వారిలో గుంటుపల్లి శ్రీనివాసరావు, గుంటుపల్లి పద్మజ, గుంటుపల్లి ఆదినారాయణ, గుంటుపల్లి అంకమ్మ,కనకం శశి కళ్యాణ్ కు గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడిన వారు చిలకలూరిపేట హాస్పటల్లో చేరి చికిత్స పొందుతున్నట్లు, తెలిపారు. హాస్పటల్ స్టేట్మెంట్స్ మేరకు రెండు కేసులు నమోదు హాస్పటల్ స్టేట్మెంట్ మేరకు రెండు కేసులు నమోదు చేశామని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

ఓపెన్ చెస్ టోర్నమెంట్

విశాలాంధ్ర - యద్దనపూడి : మార్టూరు రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఈనెల తేదీ 20 వ తేదీన అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల పరిధిలో మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, సంతమాగులూరు పరిధిలో పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనేవారు 19 వ తేదీ ఉదయం 9 గంటల లోపు మార్టూరు ఎఫర్ట్ ఆఫీసులో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ .3116,రెండవ బహుమతిగా రూ.2116 మూడవ బహుమతిగా రూ .1116 అందజేయడం జరుగుతుందన్నారు. 9885413221,8766779350 నంబర్లు సంప్రదించవలసినదిగా కోరారు.

కాలర్ ఎగరేస్తే జిల్లా బహిష్కరణ తప్పదు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : రౌడీషీటర్లు, పాతనేరస్తులు కాలర్ ఎగరవేసి సమాజంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ తప్పదని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు, పాత నేరస్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో క్షణిక ఆవేశంలో స్వలాభం కోసమో నేరాలకు పాల్పడి, చేసిన తప్పులను తెలుసుకొని పునరావృతం కాకుండా సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. పోలీస్ అధికారుల సూచనలు పెడచెవిన పెట్టి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే అట్టి వారిపై పీడీ చట్టం అమలుపరిచి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుండే పాతనేరస్థులు, రౌడీ షీటర్స్‌పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. సమాజంలో గౌరవంగా జీవించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటున్న రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. వీరి ప్రస్తుత జీవన విధానం, వృత్తి ఇతర ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన కుండా, సత్ప్రవర్తనతో మెలగాలని సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని సూచించారు.

వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బల్లికురవ : అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి నెరవేర్చకపోగా ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం మార్టూరు మండలంలోని జొంతాళిలోని గొట్టిపాటి అతిథి గృహం నందు నక్కబొక్కలపాడు,గుంటుపల్లి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, బూత్ కన్వీనర్లు, కుటుంబ సారధులు, ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వంపై చేసే పోరాటంలో పార్టీ కార్యకర్తలకు నాయకులు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలు, నిత్యావసర ధరల పెరుగుదల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ పథకాలలో కోత గ్రామాల్లో పాఠశాలల మూసివేత నిర్ణయాలపై ప్రజలకు వివరించి క్షేత్ర స్థాయి పోరాటాలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు నెలకు 200 యూనిట్లు విద్యుత్ వినియోగం ఉచితమని నాడు ప్రతిపక్షంలో హామీ ఇచ్చి నేడు వారిపై మోయలేని కరెంటు చార్జీలు వేయడం జగన్మోహన్ రెడ్డి మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మహిళలను నమ్మించి ఓట్లు వేసుకొని ఇప్పుడు నకిలీ మద్యంతో వారి మంగళ సూత్రాలను తెంపుతున్నారని ఆయన మండిపడ్డారు. పిచ్చి బ్రాండ్లతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. సంపద సృష్టించడం చేతకాక మంచినీటి పన్ను చెత్త పన్ను ఇంటి పన్ను అంటూ రకరకాల పన్నులు పెంచుకుంటూ పోతూ కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరచుకుంటూ పరి పాలన సాగించిన పరిపాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మించుకోవడం కోసం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే ఇజ్రాయిల్, మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు, గుంటుపల్లి ఎంపీటీసీ ధూళిపాళ్ల శ్రావణి పున్నారావు, సీనియర్ నాయకుడు మలినీడి గోవిందరావు, దర్శి రామస్వామి, దూళిపాళ్ల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తు కోసం టీడీపీని గెలిపించండి

- టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - కర్లపాలెం : బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ కోరారు. మండలంలోని పెదగొల్లపాలెం పంచాయితీ గాంధీనగర్, నక్కలవారిపాలెం గ్రామాల్లో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట, భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నాయకులతో కలిసి పర్యటించి మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి ఇచ్చి కరపత్రాలు అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న చేయనున్నానని మీ ఆశీర్వాదం కోసం నా తోబుట్టువుగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని తెలిపారు. మహిళలకు ఆస్తిలో వాటా హక్కు కల్పించిన ఎంతో మంది మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజిక గౌరవం కల్పించిన తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ మెనిఫెస్టో లో చెప్పిన విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా శక్తి, యువ గళం, బీసీ లకు రక్షణ చట్టం, అన్నదాత పథకాలను అమలు చేయడంతో పాటు, పేదలను ధనవంతులుగా చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. నక్కలవారిపాలెంకు చెందిన వైసీపీ నాయకులు పంద్రబోయిన శ్రీరాంమూర్తి, పంద్రబోయిన మస్తాన్ రావు పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు రాగా వేగేశన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి ఉన్నారు.

టైగర్ నాగేశ్వరరావు సినిమా చిత్రీకరణ ఆపాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : సువార్తపురం గిరిజనుల మనోభావాలు, ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా చిత్రీకరణ జరుగుతున్న టైగర్ నాగేశ్వరరావు, సువార్టపురం దొంగ సినిమాను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బాపట్ల మండలం స్టువర్టుపురం జాతీయ రహదారిపై ఎరుకుల హక్కుల గిరిజన పోరాట సమితి నాయకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎరుకుల హక్కుల గిరిజన పోరాట సమితి నాయకులు చుక్క పాల్ రాజ్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం మా స్టువర్టుపురం గ్రామంలో ఎవరో కొంతమంది దొంగతనాలకు చేసేవారని కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మా గ్రామంలో ఏ ఒక్కరు కూడా దొంగతనాలు అనే వాటికి తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తుంటే మా గ్రామం దొంగల గ్రామంగా చిత్రీకరణ చేస్తున్నారన్నారు. ఈలాంటి సినిమాల వల్ల మా గ్రామానికి ఎంతో చెడ్డపేరు వస్తుందన్నారు. మేము గాని మా పిల్లలు గాని ఇతర నగరాలకు వెళితే తలెత్తుకోలేని పరిస్థితి మా గ్రామ ప్రజలకు పడుతుందన్నారు. మా గ్రామంలో ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత అధికారులు ఉన్నారని తెలిపారు. సినీ ఇండస్ట్రీలో సినిమాలు తీసుకోవాలంటే మారిన మా ప్రశాంతమైన వాతావరణాన్ని చూపించాలని కోరారు. మా రాబోయే తరాలకు మీరు మా పాత గ్రామ స్టోరీలను తీసుకువచ్చి చూపించడం మంచి పద్ధతి కాదని గ్రామస్తులు తెలిపారు.మా గ్రామం లో గతంలో కనీసం మా పిల్లలకు పెళ్లిళ్లు కూడా కానీ పరిస్థితి ఉండేదన్నారు. ఎక్కడికైనా ప్రైవేట్ కంపెనీలకు వెళ్లి ఉద్యోగం చేద్దామంటే స్టువర్టుపురం గ్రామం అని తెలిసిన వెంటనే ఆ వ్యక్తిని ఉద్యోగం నుండి తీసివేస్తే పరిస్థితులు గతంలో ఉండేవి అన్నారు. వెంటనే టైగర్ నాగేశ్వరరావు, స్టువర్టుపురం దొంగ రెండు సినిమాలను నిలుపుదల చేయాలన్నారు. సినిమాలను నిలుపుదల చేయకపోతే స్టువర్టుపురం గ్రామస్తులంతా కలసి సినిమా డైరెక్టర్లు, నిర్మాతలకు, తమదైన శైలిలో బుద్ధి చెప్తావని గ్రామస్తులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం నందు భాస్కర్, కాంతారావు, రామారావు, రాము, జోసఫ్, వేణు,మరియా బాబు, శ్రీకాంత్, కేశవ గాంధీ, సంజీవరావు, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల గుడిసెలు కూల్చివేయటం దారుణం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల మండలం అడివి పంచాయితీ పరిదిలోని సూర్యలంక పర్యాటక ప్రాంతంలో ఎంతోకాలంగా నివాసం ఉంటున్న గిరిజనులు పూరి పాకలు కూల్చడం పై ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు తీవ్రంగా ధృశమెత్తారు. ఈ సందర్భంగా రోజాన్ బాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ధన దాహానికి చిత్తు కాగితాలు ఏరుకునే వాళ్ళు యాచకులే దొరికారా అని ప్రశ్నించారు. ఈలాంటి దుశ్చర్యకు పాల్పడిన పంచాయతీ సెక్రటరీ, బాపట్ల తాసిల్దార్, వీఆర్వో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు పై తక్షణమే ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

రైతు సంఘం నాయకుడికి పరామర్శ

విశాలాంధ్ర- కంభం : రైతు సంఘం నాయకుడు ధాకాల పుల్లయ్య ఇటీవల కాలంలో ఊపిరితిత్తుల సమస్యవలన ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదిఆరం సమయంలో సీపీఐ పార్టీ నాయకు ఆయన వద్దకు వెళ్లి పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానికి తిండి, పళ్ళు, పల హారాలు, తీసుకోవాలన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

అబ్జల్ కుమారుడి వివాహ వేడుకలో నాయకులు

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : మండల టీడీపీ కన్వీనర్ ఎండీ అబ్జల్ కుమారుడు అల్తాఫ్ వివాహ వేడుకకు ఆదివారం బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేసన నరేంద్ర వర్మ, బాపట్ల వైఎస్ఆర్‌పీ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నసీర్ అహ్మద్, బాపట్ల టీడీపీ పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాసీం, తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు గ్లోరీ యానైట్, పలువురు ప్రముఖులు, మండల టీడీపీ నాయకులు అబ్దుల్ రజాక్, మీరా, నిజాం, కార్యకర్తలు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బల్లికురవ : గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఆదివారం మండల కేంద్రమైన బల్లికురవ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్లు కృష్ణ శ్రవంత్ (ఆర్థో) అమూల్య (న్యూరో) బాలాజీ (జనరల్) 232 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె,నరాలు,మెదడు,ఎముకలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె,నరాలు సంబంధిత జబ్బులతో బాధపడుతున్న 45 మందిని వివిధ రకాల వైద్య పరీక్షలు కొరకు గుంటూరుకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పొగాకు ఉత్పత్తులకు, ఆల్కహాలుకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం చేయడం ద్వారా తరచూ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ క్యాంపులో ఆదిత్య హాస్పిటల్ మేనేజ్మెంట్ సిబ్బంది గోపాలకృష్ణ, భరత్ ఆర్ఎంపీలు తోట వెంకట నరసయ్య, పి.లక్ష్మీ వరప్రసాదరావు, మారుతీరావు, అశోక్ బాబు, అనిల్ కుమార్, రాంబాబు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చీరాల : ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ద తీసు కుంటు వ్యాయామం చేయడం ద్వారా రోగాలు దరిచేరవని డాక్టర్ సజ్జ రవీంద్ర బాబు, హేమలతలు అన్నారు.సజ్జ చంద్ర మౌళి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాలలోని లైఫ్ హాస్పిటల్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్లు సజ్జ రవీంద్ర బాబు,డాక్టర్ సజ్జ హేమలతలు 758 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె, నరాలు, చెవి, ముక్కు గొంతు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కార్పొరేషన్లు నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లు, కులాలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు అన్నారు. 6వ డివిజన్‌కు చెందిన కాపు సంఘం నాయకులు 50 మంది పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజక వర్గం టీడీపీ కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే గద్దెను కలిసి వైసీపీ అధికారలోకి వచ్చిన తరువాత వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీ.గంగాధర్, కాపు కార్పొరేషన్ సాధికార కమిటీ సభ్యులు వీ .కేశవ, రాజు, గౌరినాయుడు, శ్రీను, అప్పలనాయుడు, సురేష్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వారాహి యాత్ర సందర్భంగా తాడేపల్లిగూడెం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి అధికార పార్టీ నాయకులు వాలంటీర్లచే పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ నేపధ్యంలో ప్రతి చర్యగా ఆదివారం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసైనికులు వీర మహిళల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేసిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుభ్రపరిచి కొబ్బరికాయలు కొట్టి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దూల సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతమొందించే శక్తి జనసేనకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో ఇటు చూసిన అవినీతి బంధుప్రీతి అరాచకం రాజ్యమేలుతున్నాయన్నారు సంక్షేమం పేరుతో ప్రజల సొమ్మును ఖాతాలో వేసినట్టుగా వేసి రెట్టింపు సొమ్మును సొమ్ములు రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. స్వచ్ఛమైన పాలన రాబోయే తరానికి భరోసా బంగారు భవిష్యత్తు కావాలంటే ఒక్కసారి రాష్ట్ర ప్రజలంతా జనసేనకు మద్దతు పలకాలన్నారు. జనసేన అధికారంలో రావడం చారిత్రక అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు మొహమాటం పృధ్వి, జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తి భాస్కరరావు, ఉల్లంగుంట శ్రీనివాసరావు లకింశెట్టి గోపి ,దాసరి పవన్ కళ్యాణ్, చింతా మణికంఠ, జజ్జర శ్రీనివాసరావు, దేగల సుబ్బారావు, సదాశివరావు, వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

పోతుల సునీత పిచ్చి వాగుడు మానుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : మీ నాయకుడి దగ్గర మెప్పు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుటుంబ సభ్యుల జోలికి వచ్చిన, పిచ్చి వాగుడు వాగిన తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళా పార్లమెంటు నాయకురాలు పల్లం సరోజిని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి దిష్టిబొమ్మను దహనం చేసిన వైసీపీ మహిళ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత చర్యలను నిరసిస్తూ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సునీత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో నిలిపి విభజిత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును విమర్శించే స్థాయి,అర్హత పోతుల సునీతకు లేవన్నారు. ఎక్కడో తెలంగాణలో మారుమూల ప్రాంతంలో ఉన్న నీకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఓడిపోయిన ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగు మహిళ పదవి ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. నేడు అనుభవిస్తున్న పదవులు, ఈ హోదా అన్ని చంద్రబాబు పెట్టిన భిక్షనే విశ్వాసం కూడా లేకుండా గతం మరిచి ఆయననే విమర్శించడం సిగ్గుచేటన్నారు. మహిళలకు చంద్రబాబు నాయుడు ఎంత ప్రాధాన్యత ఇస్తారని మహిళల సంక్షేమం కోసం ఎంతగా కృషి చేశారో రాష్ట్రంలో ఉన్న మహిళలు అందరికి తెలుసన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళ శక్తి పేరుతో మహిళల కోసం ప్రవేశపెట్ట బోయే సంక్షేమ పథకాలు చూసి మీకు వెన్నులో వణుకు పుట్టి ఇలా అసత్య ప్రచారాలు చేస్తూ మహిళలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగు మహిళా నాయకులు హైమవతి, కాగిత నాగభూషణమ్మ, గ్లోరియట్ సొపాటి, రుక్మిణి, రాణి, ఘన్సీ, సుజాత,నజ్మా, రజని, రమాదేవి, నవనితం, పద్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోశయ్య కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ లో అనుమానిత 8 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని ఉక్కు పాదంతో అణచి వేస్తాము అని అన్నారు.గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలుగా వున్న 156 మందిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు తెలిపారు.గంజాయిని సేవించే వారిని ఇప్పటివరకు బాధితులుగా కౌన్సిలింగ్ నిర్వహించామని ఇక నుండి అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని అన్నారు. మత్తుపదార్ధాల విషపు కూపంలో కూరుకు పోకుండా విద్యార్థులలో చైతన్యం తీసురావడానికి జిల్లాలో 51 కళాశాలల్లో సంకల్పం కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ సూచనలతో చీరాల డి.ఎస్.పి ప్రసాద్ రావు పర్యవేక్షణలో చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ సారధ్యంలో చీరాల సెబ్ సిఐ, ఎస్.ఐ లు, చీరాల 2 వ, 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ లు, కారంచేడు, చీరాల రూరల్ ఎస్.ఐ లు 55 మంది పోలీస్ సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి గంజాయి, నాటుసారా కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గంజాయి విక్రయించే వారు విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని విక్రయాలు జరిపే అవకాశం ఉండడంతో, విద్యార్థులకు గంజాయి సేవించడం వలన కలిగే అనర్ధాలు, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించే సంకల్పం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించి, డ్రగ్స్ కు దూరంగా ఉంటామనే ప్రతిజ్ఞ చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన కళాశాల యాజమాన్యానికి సర్టిఫికెట్ అందిస్తున్నట్లు తెలిపారు. గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, ఇతర అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన యెడల సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు గానీ, డయల్ 100, ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో కళ్లం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్యాణ మండపంలో యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, బిపి, షుగర్, ఈసీజీ వైద్య సేవలు అందించామన్నారు. ఈ వైద్య శిబిరంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్ యం డి డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ బెల్లంకొండ, డాక్టర్ మాధవి పాల్గొన్నారు. ఈ కార్యమానికి పార్థసారథి రెడ్డి, గోరంట్ల శాంతారామ్, కళ్ళం వీరారెడ్డి, చేజర్ల నారా యణరెడ్డి, గోవాడ సత్యనారాయణ పాల్గొన్నారు.